# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

## కొప్పర్తి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ ల అభివృద్ధికి రు.3035 కోట్లతో ఏపీఐఐసి టెండరు

### వైజాగ్ చెన్నై, హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో ముందడుగు

రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవా ర్తరాష్ట్రంలో వైజాగ్ చెన్నై, హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో ముందడుగు పడింది. ఈ రెండు కారిడార్ల పరిధిలోని ఉమ్మడి కడప జిల్లాలోని కొప్పర్తి, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు నోడ్ ల అభివృద్ధికి రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) టెండర్లను ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వైజాగ్ చెన్నై కేంద్ర పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తిలో పారిశ్రామిక నోడ్ ను 2596 ఎకరాలలో 1264.44 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతారు. హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ను 2624 ఎకరాల విస్తీర్ణంలో 1771.19 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడతారు.

## జిల్లాలో పలువురు సిఐ లను బదిలీలు

కడప, మే 1 మే01, ప్రభాతవార్త;

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు..మైదుకూరు సిఐ శ్రీ హరి కడప సిసిఎస్ 2 సిఐ గా బదిలీ..సిసిఎస్ 2 సిఐ గా ఉన్న రెడ్డప్ప కడప తాలూకా సిఐగా బదిలీతాలూకా సిఐ వెంకటేశ్వర్లు విఆర్ కు బదిలీ..ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సిఐ రమణా రెడ్డి మైదుకూరు అర్బన్ సీఐ గా బదిలీ..అన్నమయ్య జిల్లా విఆర్ లో ఉన్న రియాజ్ అహ్మద్ ఫ్యాక్షన్ జోన్ సిఐ గా బదిలీ..విఆర్ కడప లో ఉన్న వెంకట కుమార్ ఫ్యాక్షన్ జోన్ కడప సిఐ గా బదిలీ.... వెంటనే సంబంధిత స్టేషన్ లలో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎస్పీ

## చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేయాలి

### ఎంపి మిథున్ రెడ్డి డిమాండ్



రాజంపేట మే01, ప్రభాతవార్త;

చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి ఉంటే అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేయాలని రాజంపేటలో ఎంపి పివి మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వరదల్లో కొట్టుకు పోయిన అన్నమయ్య ప్రాజెక్టు స్థానం లో కాంక్రీట్ డామ్ నిర్మాణానికి టెండర్లు వైసిపి హయాం లో టెండర్లు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా అన్నమయ్య డ్యాం నిర్మాణం గురించి పట్టించుకోలేదని విమర్శించారు. అంతేకాకుండా పాటు పుణ్య నిర్మాణానికి జరిగిన టెండర్లను రద్దు చేశారని మండిపడ్డారు. ప్రాజెక్టు పనులు చేపట్టకపోవడం వల్ల రైతులకు సాగునీరు, త్రాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే అన్నమయ్య డ్యామ్ నిర్మాణం పూర్తి చేస్తామని ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రమంటే అమరావతే కాదని, రాజధాని 13 గ్రామాలే కాదని, రాష్ట్రాన్ని మొత్తం అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ..నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్ టీ ఏ నిబంధనలు పక్కాగా పాటించాలి...

### .. ..జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి..

కడప, మే 1 మే01, ప్రభాతవార్త;

: జిల్లాలో ఈ నెల 4న నీట్ యూజీ 2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్టిఏ సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించి.. విజయవంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.

**.. ..నిషేధించబడిన అంశాలు :..**

అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే ముందు .. అత్యంత సున్నితమైన మెటల్ డిటెక్టర్ల సహాయంతో ఏర్పాటు చేసిన విస్తృతమైన ఫ్రిస్కింగ్ నిబంధనలకు లోబడి అనుసరించాలి.

అభ్యర్థులు ఈ క్రింది వస్తువులను పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకెళ్లడానికి అనుమతించబడరు. ఏదైనా ప్రింటింగ్ పేపర్స్, బిట్స్, జ్యామితి/పెన్సిల్ బాక్స్, ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్, మొదలైన వస్తువులు. ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజర్, హెల్త్ బ్యాండ్ వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరాలతో పాటు.. వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగులు, బెల్ట్, క్యాప్ వంటి ఇతర వస్తువులు. ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్లెట్, కెమెరా, ఆభరణాలు/లోహ సంబంధిత వస్తువులు అలాగే... ఏదైనా ఆహార పదార్థాలు, ప్యాకింగ్ వస్తువులు, వాటర్ బాటిల్ మొదలైనవి. మైక్రోచిప్, కెమెరా, బ్లూటూత్ పరికరం వంటి కమ్యూనికేషన్ పరికరాలను దాచడం ద్వారా అనైతిక మార్గాల కోసం ఉపయోగించగల ఏవైనా ఇతర వస్తువులు. స్క్రీనింగ్ తర్వాత, ఏ అభ్యర్థి అయినా అటువంటి అనుమానాస్పద వస్తువును, పరికరాన్ని తీసుకువెళుతున్నారని కనుగొనబడితే.. పరీక్షా హాల్‌లోకి నిరాకరించడం జరుగుతుంది...

**..డ్రెస్ కోడ్ తప్పని సరి....**



నీట్ (యుజి) 2025 పరీక్షకు హాజరయ్యే ఎన్టిఏ నిబంధనల మేరకు ఈ క్రింది డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా అనుసరించాలి.:.. ఎ. ఎక్కువ అలంకరణతో ఉన్న నిండైన దుస్తులు మరియు/లేదా పొడవాటి స్లీవ్‌లు అనుమతించబడవు. పరీక్షా కేంద్రంలో సంప్రదాయ/ సంప్రదాయ దుస్తులలో వచ్చిన వారికి చివరి రిపోర్టింగ్ సమయానికి కనీసం ఒక గంట ముందు సంబంధించిన వస్తువులను అప్పగించాలి. అభ్యర్థికి ఎటువంటి అసౌకర్యం లేకుండా సరైన ఫ్రిస్కింగ్ చేయడం జరుగుతుంది. పరీక్ష హాలులోకి చెప్పులు, తక్కువ మడమలతో చెప్పులు అనుమతించబడతాయి తప్ప షూస్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవు. అనివార్యమైన (వైద్య, మొదలైనవి) పరిస్థితుల కారణంగా ఏదైనా సమస్యలు ఉంటే, అడ్మిట్ కార్డులు జారీ చేయడానికి ముందు విగితి యొక్క నిర్దిష్ట ఆమోదం తీసుకోవాలి. అభ్యర్థులు ఎన్టిఏ జారీ చేసిన సూచనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది.

పరీక్షను నిర్వహణ స్క్రీనింగ్ సమయంలో మహిళా అభ్యర్థులకు మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రమే క్లోజ్డ్ ఎన్‌క్లోజర్ స్క్రీనింగ్ జరుగుతుంది. అభ్యర్థులు తమ వెంట పాస్పోర్ట్ సైజు ఫోటో అతికిం చిన అడ్మిట్ కార్డుతో పాటు.. మరొక పాస్పోర్ట్ సైజు ఫోటోను.. పొందు పరిచిన ప్రొఫార్మా ప్రకారం హాజరు షీట్లో అతికించాల్సి ఉంటుంది. అభ్యరు ్థలు తమ వెంట ఖచ్చితంగా ఒక ఒరిజినల్ ఐడెంటిటీ ప్రూఫ్ కార్డు, అలాగే పిడబ్ల్యుబిడి అభ్యర్థులు సర్టిఫికేట్ తీసుకువెళ్లాలి. అలాగే.. ఒక పోస్ట్ కార్డ్ పరిమాణం (4 ్ల6")తో తెల్లని బ్యాక్ గ్రౌండ్ కలిగిన ఫోటోను ముందుగా డౌన్‌లోడ్ చేసిన ప్రొఫార్మాలో అతికించి అడ్మిట్ కార్డుతో జత చేయాలి.

**.. ..తప్పకుండా పాటించాల్సిన అంశాలు.....**

.. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో పరీక్షా రోజున ఈ క్రింది పత్రాలను మాత్రమే తీసుకురావాలి. అలా తీసుకురాలేని అభ్యర్థులు పరీక్షలో కూర్చునేందుకు అనుమతించబడరు.

.. అధీకృత ఫోటో ఐడిలలో ఏదైనా ఒరిజినల్ పాన్ కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్ /ఓటరు ఐడి/పాస్‌పోర్ట్/ఆధార్ కార్డ్/రేషన్ కార్డ్/క్లాస్ 12 అడ్మిట్ కార్డ్ ఛాయాచిత్రంతో/ప్రభుత్వం జారీ చేసిన ఇతర చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడి వంటి కార్డులను తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి

### కారు ఢీకొని ద్విచక్ర వాహనములో వెళ్తున్న తండ్రి, కుమారుడు లకు

### తీవ్ర రక్త గాయాలు కలిగి మృతి చెందగా, శోకసముద్రంలో కుటుంబ సభ్యులు...





ముద్దనూరు ,మే01, ప్రభాతవార్త;

ముద్దనూరుజమ్మలమడుగు రహదారిలోని మునయ్య కోన సమీపలో గురువారం సాయంత్రం కొండాపురం మండలం, చౌటుపల్లె గ్రామానికి చెందిన షేక్ హాజీ మహమ్మద్, 34 సంవత్సరాలు మరియు అతని కుమారుడు ఇమామ్ సాదిక్ నాలుగు సంవత్సరాల బాలుడు ఇరువురు కలిసి జమ్మలమడుగు లోని తన భార్య ఇంటికి వెళ్లి సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా ముద్దనూరు వైపు నుంచి అతివేగంగా, ఆ జాగ్రత్తగా కారు నడుపుకుంటూ వచ్చి ఢీకొనట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనదారునికి కుడి చెయ్యి, కుడి కాళ్లు విరగగా, ఘటనా స్థలంలోనే బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. హుటా హుటిన 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్న సమయంలో బాలుడు మృతి చెందాడు, హాజీ మహమ్మద్ ను మెరుగైన వైద్యం కొరకు ప్రొద్దుటూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు అక్కడి నుంచి కర్నూలుకు తరలిస్తుండగా మార్గ మధ్యలో హాజీ మహమ్మద్ మృతి చెందారని పేర్కొన్నారు. ఈ ఘటన వినగానే కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతమయ్యారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



బద్వేలు ,మే 1, ప్రభాత వార్త

ఆత్మకూరు నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిశారు. ఈయనతో పాటు కడప జిల్లా డిసిసి బ్యాంక్ నూతన చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అలాగే బద్వేలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా తనకు పదవి ఇచ్చేందుకు సహకారం అందించిన ముఖ్యమంత్రి కి సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్టీ వైభవానికి కృషి చేయాలని, అలాగే అన్నదాతలకు మీ వంతుగా బ్యాంకు రుణాలు, తదితర సేవలందించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తనకు ఇచ్చిన విధులను అంకితభావంతో చేసి పార్టీకి మంచి పేరు తీసుకు వస్తానని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

## గేటుకున్న పేరు తొలగించిన ప్రజల్లో గుండెల్లోనే వైఎస్ఆర్



- హెక్టర్ కు ఇరవై వేలు జగనన్న సాయం
- జగనన్నను చూసైన ప్రభుత్వం కళ్ళు తెరవాలి
- 630 మంది రైతులకు 1.30 కోట్ల చేకూరనన్న లబ్ధి
- కోల్డ్ స్టోరేజ్ నీ వినియోగం లోకి తేవడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- గండి క్షేత్రంలో ఫ్లోరింగ్ కూడా వేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం
- గంజాయికి ,జూదానికి నిలయంగా మారిన వైనం
- పులివెందులలో కనిపించనీ లా అండ్ ఆర్డర్
- మెడికల్ సీట్లు వస్తే వద్దన్న ఘనత కూటమి ప్రభుత్వందే
- కడప ఎంపీ వైయస్ అవినాష్

పులివెందుల,మే1, ప్రభాత వార్త:

గేటుకున్న పేరు తొలగించ గలరేమో గాని ప్రజల్లో గుండెల్లోనే వైఎస్ఆర్ ఉన్నాడు అని ,అకాల వర్షాలు పెనుగాలులకు జరిగిన ఉద్యాన వన పంటల నష్టాన్ని భర్తీ చేయడానికి వైఎస్ఆర్ పార్టీ తరుపున వైయస్ జగన్ మోహన్ రెడ్డి హెక్టార్ కి 20 వేల చొప్పున రైతులకు అందిస్తున్నారు అని జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సాయాన్ని అయిన చూసి ప్రభుత్వం కళ్ళు తెరవాలి అని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. జగన్ క్యాంపు కార్యాలయం నందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల వల్ల లింగాల మండలంలో చోటు చేసుకున్న ఉద్యాన పంటల నష్టాన్నీ చూసిన జగన్ మోహన్ రెడ్డి రైతులకు పరిహారం ఇచ్చేందుకు సుముకత వ్యక్తం చేశారనీ హెక్టర్ కు ఇరవై వేలు అందిస్తూ అందుకు సంబంధించి డీడీ లు కూడా రైతుల పేరు మీద ఇవ్వడం జరిగింది అని ఒక వారంలోగా నష్ట పోయిన అన్ని రకాల ఉద్యాన వన పంటల రైతులకు అందించడం జరుగు తుందన్నారు. దీని ద్వారా 630 మంది రైతులకు రూ. 1.30 కోట్ల పరిహారాన్ని డీడీల రూపంలో అందజేస్తున్నామ న్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సాయాన్ని చూసి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచి 4 లో

4 లో

## రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో అమరావతి ఐకానిక్ బ్రిడ్జి ఓ ఆకృతి

రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధానికి తలమానికంగా మారనున్న అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ముందడుగు పడింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ గురువారం అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జిని భారత దేశంలోనే ఒక వినూత్నంగా అద్భుత డిజైన్తో రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పలు ఆకృతులను ఎల్ అండ్ టి సంస్థ, ఎస్పీ సింగ్లా మరో సంస్థ కలిసి రూపొందించాయి. వివిధ యూనివర్సిటీకు చెందిన ఐఐటి విద్యార్థులు కూడా ఈ ఆకృతులను రూపొందించారు. ఈ ఆకృతులను ఇప్పటికే సీఎం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఏడిసిఎల్ తాజాగా టెండర్లను ఆహ్వానించింది. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జి హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానం చేస్తారు. ముళ్లపూడి వద్ద ఎన్ హెచ్ 65 ను రాజధాని అంతర్గత రోడ్డు అయిన ఎన్13 కు కలుపుతారు. 3.8 కిలోమీటర్ల పొడవున కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతారు. బిడ్లు దాఖలు చేసేందుకు ఈనెల 15 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తారు.



- కృష్ణా నదిపై అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్
- టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాథమిక అంచనా వ్యయం రూ.800 కోట్లు

వివిధ నిర్మాణ సంస్థల అంచనాలను పరిశీలించిన తర్వాత అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రాథమిక అంచనా వ్యయం సుమారు 800 కోట్లు దాటవచ్చని భావిస్తున్నట్లు

# బస్సు షెల్టర్ నిర్మాణం పనులు ప్రారంభం

**పుల్లంపేట మే 1 ( ప్రభాతవార్త)** పుల్లంపేట మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గారాలమడుగు పుల్లంపేట గ్రామపంచాయతీ సరిహద్దులో బస్సు షెల్టర్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ నిధుల నుంచి ఎంపీపీ ముద్ద. వెంకటసుబ్బారెడ్డి (బాబుల్ రెడ్డి)ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు పుల్లంపేట సర్పంచి శ్రీనివాసులు రెడ్డి గురువారం తెలియజేశారు. ఈ మేరకు పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు. పుల్లంపేట లో బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయి 25 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పుల్లంపేట మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి తో పాటు భోగ పార్థసారథి, భాస్కర్ రెడ్డి,గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేటలో "మే "డే

**పుల్లంపేట మే 1( ప్రభాత వార్త)** పుల్లంపేట మండల కేంద్రంలో బస్సు షెల్టర్దగ్గర మే నెల ఒకటవ తేదీన మేడే కార్యక్రమాన్ని సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మిజెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ మేడే ఆవిర్భావం గురించి దానిని ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాలను గురించి చదవడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల లీడర్ వనజ, సెక్టార్ లీడర్ చెంచులక్ష్మి, నాగ లత, రోజా, విఆర్ఓల లీడర్ వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం ఆటో డ్రైవర్ల యూనియన్ లీడర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి ఐటీయూసీ పిలుపు



మదనపల్లె క్రైమ్, మే 1 ప్రభాతవార్త.
కార్మికులందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఐటీయూసీ మదనపల్లి డివిజన్ కన్వీనర్ జి. కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధనాసుపత్రిలో ఐటీయూసీ ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్ మోలాలితో కలిసి ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లో హెల్పింగ్ మైడ్స్ అధ్యక్షులు అబు బక్కర్ సిద్దిక్, సూపర్ వైజర్ గిరిబాబు, శానిటేషన్ వర్కర్స్ సూరి, పార్వతి, అలివేలు, రేణుక, సెక్యూరిటీ సిబ్బంది రెడ్డెప్ప, తులసి రమణ, ఈశ్వరయ్య, చలపతి, గజపతి, జి. చంద్ర శేఖర్, ఇస్మాయిల్, వెంకటాద్రి తో పాటు కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు రక్త పరీక్షలు చేయించుకోండి



మదనపల్లె క్రైమ్, మే 1 ప్రభాతవార్త.
సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించే లక్ష్యంతో, 40 సంవత్సరాల లోపు ప్రజలందరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టీబీ పర్యవేక్షకులు ప్రభాకర్ పిలుపునిచ్చారు. మదనపల్లి మండలం నక్కలదిన్నె తాండా, తుమ్మల తాండా మరియు వేంపల్లి గ్రామాలలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 104 వైద్యులు డాక్టర్ చరిత. ఎమ్. పి. హెచ్. ఏ. గంగయ్య ఏ. ఎన్. ఎమ్ నజీమున్నిశ, టీబి. హెల్త్ విజిటర్ వనజ ఆశాకార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )
సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రాజంపేట పట్టణంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు మార్చు రావాలని, కనీస వేతనం అమలు చేయాలని, మెడికల్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని మే డే వేడుకల్లో కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, లక్ష్మీదేవి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఈశ్వరమ్మ,విజయ,అమరావతి, శివరంజని, విద్యుత్ ఉద్యోగుల సంఘం సుధాకర్,బాలకృష్ణ, బాలాజీ, ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర శంకర్, నరసింహులు, ఆర్ ఐ కుమార్ స్వామి, విఆర్ విఆర్ఓ సుధాకర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆటో కార్మికులు నరసింహులు, పెంచలయ్య పాల్గొన్నారు. మార్కెట్ హమాలి సంఘం సీనియర్ నాయకులు రాముడు, భీమయ్య పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాల ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానం..

సుండుపల్లి, ఏప్రిల్01, ప్రభాతవార్త:
మండల పరిధిలో గల ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల నందు 202526 సంవత్సరం వరకు సంబంధించి 3 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు బ్యాక్ లాగ్ ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర నాయుడు తెలియజేశారు.1 వ తేదీ నుండి 2005 2025 వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ఖాళీల కంటే దరఖాస్తులు ఎక్కువగా వచ్చినట్లయితే లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించబడును. మూడవ తరగతి ప్రవేశం కొరకు క్రింద కనపరిచిన విధంగా రిజర్వేషన్ పద్ధతిలో ఖాళీలు ఉన్నవి. మొత్తం ఖాళీలు 40. (ఎస్టి 32, ఎస్సీ 04, బిసి 02, ఓసి 01, ఈ బీసీ 01). బ్యాక్లాగ్ ఖాళీలు కేవలం ఎస్ టి అభ్యర్థులకే కేటాయించబడినవి. దరఖాస్తు ఫారాలు పాఠశాలలో అందుబాటులో ఉన్న గనుక ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించవలసినదిగా తెలియజేయడమైనది. పూర్తి సమాచారం కొరకు కింద తెలిపిన ఫోన్ నెంబర్ల తో సంప్రదించగలరు. 9441146908 మరియు 9866624837.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఆరోగ్య శాస్త్రాల శాఖ ప్రారంభోత్సవం

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త



రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో గురువారం ఆరోగ్య శాస్త్రాల శాఖను మొదటిసారి ప్రారంభించి, ఈ శాఖకు చెందిన మొదటి బ్యాచ్ విద్యార్థులకు "ఇనాగురల్ ఒరియెంటేషన్ ప్రోగ్రామ్" ఘనంగా నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శాస్త్రాల పాఠశాలలో మొదటిగా మూడు కోర్సులు ప్రారంభించారు. బి.ఎస్సి అనెస్తీషియా టెక్నాలజీ అండ్ ఆపరేషన్ టెక్నాలజీ, బి.ఎస్సి మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎమ్.ఎల్.టి), బి.పి.టి ఫిజియోథెరపీ కోర్సులు ఆరోగ్యరంగంలో ప్రాధాన్యత వహిస్తున్న పారామెడికల్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం చివరలో డా. పి. ద్వారకానాథ రెడ్డి మాట్లాడుతూ "భారతదేశంలో పారామెడికల్ విద్యకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. విద్యార్థులు నైపుణ్యాలతో అభివృద్ధి చెందుతూ, సమాజానికి సేవలందించగలుగుతారు" అని తెలిపారు. =

## వైయస్ షర్మిల హౌస్ అరెస్ట్ హేయమైన చర్య

## ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శికిలిగిరి ఇర్ఫాన్ భాష




ప్రొద్దుటూరు మే 01, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శికిలిగిరి ఇర్ఫాన్ భాష అభిప్రాయపడ్డారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి హౌస్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు గత పదేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శించి అమరావతి నిర్మాణం ఏ మేరకు చేశారు అని ప్రశ్నించేందుకు వెళ్లే క్రమంలో పోలీసులు గృహ నిర్బంధం చేసి ఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కులు కాలరాస్తారా అని ఆయన నిలదీశారు తిరిగి విజయవాడ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏపీసీసీ అధ్యక్షురాలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతుండగానే కొంతమంది బిజెపి కార్యకర్తలు వచ్చి కార్యాలయం పై దాడి చేయడం వారి వైఫల్యానికి నిదర్శనం అన్నారు గడిచిన 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చింది చేసింది ఏమీ లేదన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీలు మన హక్కు అని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో అనేక పరిశ్రమలు పెట్టుబడులు పెడతాయని దీని ద్వారా యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు అటు కేంద్రంలో అయినా ఇటు రాష్ట్రంలో అయినా ప్రజల సమస్యల గురించి ప్రశ్నించే ప్రజల పక్షాన నిలబడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పీలేరులో శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సుడిగాలి పర్యటన

**.. కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లారి**



పీలేరు మే 01 ప్రభాతవార్త : పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని సుడిగాలి పర్యటన చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. గురువారం ఉదయం పట్టణంలోని సి ఎల్ ఆర్ సి కార్యాలయంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కుట్టు మిషన్ల కోసం దరఖాస్తులు చేస్తున్న మహిళలకు రోజుకు గంట నుండి రెండు గంటల వరకు శిక్షణ పొందాలన సూచనలు ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. అలాగే మరింత మందికి అవకాశం కల్పించి శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేస్తామని అన్నారు. మహిళలకు ఆర్థికంగా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించిందని అన్నారు అనంతరం పద్మావతి నగర్ లో కూటమి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లో పాల్గొని తమ చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ అందజేశారు. అనంతరం కొత్త పెన్షన్లు కూడా అమలులోకి వచ్చాయని ఈ నెల నుండి కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు అందజేసి పేదలకు ఆదుకుంటుందని సూచించారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తామని ఏదైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్, నూతనంగా ఏర్పడిన కమిటీతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తానని ఆయన వైద్యులతో సూచించారు.

## కష్టపడిన కార్యకర్తలు కనుమరుగు కాకుండా కాపాడుకుంటాను

## శాసన సభ్యులు నల్లారి



పీలేరు మే 01 ప్రభాతవార్త : కష్టాల్లో వెన్నంటే ఉండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి నా గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తల కోసం సహాయ సహకారాలు అందిస్తూ కడవరకు అండగా ఉంటానని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోనిపలుప్రభుత్వకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా పీలేరు నియోజకవర్గ విలేఖరుల మస్తాన్ పిలుపుమేరకు వారి కార్యాలయం చేరుకున్నారు. ఆయనకు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. కూటమి శ్రేణులతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న పార్టీని గట్టెక్కించేందుకు నడుము కట్టి మేమున్నా మంటూ నాకు ధైర్యాన్నిచ్చి అహర్నిశలు కష్టపడి తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను గౌరవాన్ని నిలబెట్టి, పీలేరు నియోజకవర్గ చరిత్రలో లేని తిరుగులేని మెజార్టీ తెప్పించి నా గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు, అభిమానులకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తూ వారితో పాటు కడదాక ఉంటానని ఆయన అన్నారు. కూటమి పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలైనా ఏమి చేయలేదని అధైర్య పడకండి మీ కష్టాన్ని గుర్తించాను. మీరు చేసిన సాహసం వెలకట్టలేనిది. మీ అభిమానం నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికీ అవకాశం కల్పిస్తూ, ఆదరిస్తాను అండగా ఉంటాను. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా 'మేడే" వేడుకలు

**తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జెండా ఎగరేసి కేక్ కట్**



ప్రొద్దుటూరు అర్బన్, మే 1, ప్రభాతవార్త : "మే"డే సందర్భంగా గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర టిఎన్టియుసి నాయకుడు చింతకుంట కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జెండా ఎగరేసి కేక్ కట్ చేసి "మేడే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, టీడీపీ నాయకులు డిఎన్టియుసి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పులయ్య, నంద్యాల భార్గవరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలో కార్మికుల సంక్షేమము అభివృద్ధి ప్రయోజనాలు జరిగినాయని అంటే ఒక తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, కౌన్సిలర్ కమాల్ భాష, పోసా భాస్కర్, మీగడ చంద్ర, జిలాన్, పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న మేఐహెల్ప్యు ఫౌండేషన్..



ప్రొద్దుటూరు అర్బన్, మే 1ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు గవర్నమెంట్ అట్ల వెంకటరెడ్డి అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ సుభహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్,అహమ్మద్ హుస్సేన్,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు,సురేష్,ప్రసన్న కుమార్, మైకెల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరారు. 82972 53484, 9182244150.

## ప్రతి మహిళలను ఆర్థికంగా నిలబెట్టడమే మా ప్రభుత్వ లక్ష్యం.

**..కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి..**



సుండుపల్లి, మే01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని జెడ్పి హైస్కూల్ నందు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా మహిళలు స్వయం శక్తితో ఎదుగుతు వాళ్లు ఎవరిపైన ఆధారపడకుండా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని, అందుకే కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి 90 రోజులు శిక్షణ అందించి పూర్తి అవగానే సర్టిఫికెట్ అందజేస్తామనీ, తర్వాత కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మహిళల కోసం ప్రభుత్వమే కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తుందని, ప్రతి మహిళ గౌరవప్రదంగా ఆర్థికంగా ఎదగాలని ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాలకు బీసీ, ఎస్సీ, ఎస్టి, నిరుపేదలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపిఅధ్యక్షుడ కల్లారెడ్డప్ప,టిడిపిమండలనాయకులు, బిజెపి నాయకులు,క్లస్టర్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# ఘనంగా మేడే వేడుకలు...

ముద్దనూరు, మే01, ప్రభాతవార్త:
కార్మికుల ఐక్యత, కార్మికులు రక్తం చిందించి 8 గంటల పని విధానాన్ని సాధించిన ఫలితంగా మే ఒకటవ తేదీన అంతర్జాతీయం కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు హైమావతి, చంద్రకళ, వీరలక్ష్మి దేవి గంగాబవాని, మేరీ,ధనలక్ష్మి సుబ్బమ్మ ప్రభావతి, ఆటో వర్కర్ సీనియర్ నాయకులు చంద్ర డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎల్లయ్యచేనేతకార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ దాసు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం

## వైయస్సార్ టియుసి నాయకులు షేక్షావలి, ఖాజా పీర్



ప్రొద్దుటూరు మే 1 ప్రభాతవార్త
రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైయస్సార్ టి యు సి జిల్లా మాజీ అధ్యక్షులు షేక్ షేక్షావలి ప్రొద్దుటూరు నియోజకవర్గ కన్వీనర్ ఖాజాపీర్ విమర్శించారు.గురువారంమేడే సందర్భంగా స్థానిక వైయస్సార్ సిపి కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు వారు జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ టియుసి తరపున కార్మికులకు వారు మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సిఎస్ ఖాజా మొహిద్దీన్ వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ నాయకులు కంభం వెంకటేశ్వర్లు వైసీపీ యువజన అధ్యక్షులు ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో ఎర్ర జెండాల రెపరెపలు




పీలేరు మే 01 ప్రభాతవార్త:
మేడే సందర్భంగా పీలేరులో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ మిట్టపై పంచాయతీ కార్మికులు ఎర్ర జెండాను ఎగురవేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, టిడిపి నాయకులు కోటపల్లిబాబురెడ్డి,స్పోర్ట్స్ మల్లి, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, యుటిఎఫ్ మాజీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు జి. రాధాకృష్ణ, ఇతర నాయకులు మాట్లాడుతూ నాటి చికాగో కాల్పుల సంఘటనలో అశువులు బాసిన కార్మికుల ఆత్మ శాంతి కోరుతూ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య, యుటిఎఫ్ మాజీ నాయకులు జి. రాధాకృష్ణ, పంచాయతీ కార్మికుల సంఘం పీలేరు అధ్యక్ష కార్యదర్శులు బివి రమణ, ఓబులేసు, కోశాధికారి నాగార్జు, తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ సంఘం ఆధ్వర్యంలోనూ అరుణ పతాకాన్ని ఎగురవేసి కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెసిఎస్ రెడ్డి, బాబు, చంద్ర, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు పట్టణంలో ఊరేగింపు చేశారు.

## కాంగ్రెస్ కార్యాలయం పై బిజెపి నాయకుల దాడి

## అప్రజాస్వామిక, పిరికిపంద చర్య. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడి

వేంపల్లి.: మే 01 (ప్రభాత వార్త):ఏప్రిల్ 30 వ తేది బుధవారం నాడు విజయవాడ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై,పీసీసీ అధ్యక్షురాలుపై,కాంగ్రెస్ నాయకులపై కొందరు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోడి గుడ్ల తో,టమాటాల తో దాడి చేయడం అప్రజాస్వామిక , పిరికిపంద చర్య అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు.



గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 94,సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలో సచివాలయం, అసెంబ్లీ,రాజ్ భవన్,హైకోర్టు, రోడ్లు, డ్రెయినేజీ,విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.కానీ 11 సంవత్సరాలు అయినా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.తిరుమల కల్తీ నెయ్యి,తిరుపతి తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం,టిటిడి గోశాలలో గోవులు చనిపోవడం, కాశీనాయన క్షేత్రంలో కట్టడాలు కూల్చడం,ఇప్పుడు సింహాచలం లో గోడ కూలి ఏడుగురు చనిపోవడం ఇలా అనేక దుస్సంఘటనలు జరిగాయి ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి సూచించారు. పివిఎల్.

## కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా కిషోరీ వికాసం పై

## గోడపత్రికను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**ఈనెల 2 నుండి జూన్ 10 వరకు కౌమార బాలికలకు శిక్షణ కార్యక్రమాలు.**

రాయచోటి, మే 01 ప్రభాత వార్త
కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన "కిషోరీ వికాసం" పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా వేసవి సెలవులలో ఈ నెల 02 నుండి జూన్ 10వ తేదీ వరకు వివిధ శిక్షణ కార్యక్రమాలను కౌమార బాలికలకు అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. దీనిలో భాగంగా కౌమార బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతు పరిశుభ్రత, పౌష్టికాహారం, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగా మరియు జీవనోపాధి అవకాశాలు, సైబర్ మరియు ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను కౌమార బాలికలు అందరూ వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ..ఇంకుడు గుంతలే పండ్ల తోటలకు ఆయువుపట్టు.

తంబళ్లపల్లె. మే1. ప్రభాతవార్త ః ఉపాధి హామీ కరువు పనులలో భాగంగా పండ్ల తోటలలో తవ్వుతున్న ఇంకుడు గుంతలు భవిష్యత్తులో భూగర్భ జలాలు పెరిగి పండ్ల తోటలకు ఆయువుపట్టుగా నిలుస్తాయని ఏపీ డి నందకుమార్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన తంబళ్లపల్లె పంచాయతీ పరిధిలోని ఇట్నేనివారిపల్లె లో మామిడి పండ్ల తోటలో తవ్వుతున్న ఇంకుడు గుంతను పరిశీలించి బాగుందని ఏపీవో అంజనప్ప, క్షేత్ర సహాయకుడు రమేష్ ను ప్రశంసిస్తూ మండలంలో ఇదే స్ఫూర్తితో ఇంకుడు గుంతలు తవ్వించాలని ఏపీఓకు సూచించారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత,పుష్పకుమారి, భూదేవి, బాలగంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడాలి

యర్రగుంట్ల మే1 ప్రభాతవార్త
కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, 44 చట్టాలను కాలరాసేందుకు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కొత్తగా 4 కార్మిక చట్టాలను తీసుకువచ్చింది దీంతో , కార్మికుల గుర్తింపు , హక్కులు, భద్రత ,సంక్షేమం ,ఎనిమిదిగంటల పని విధానం కనుమరుగవుతున్న ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని ఇటువంటి కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామయ్య డిమాండ్ చేశారు గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో యర్రగుంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ప్రదర్శన నిర్వహించి మార్కెట్ యార్డ్ లో ఏఐటీయూసీ నాయకులు ఎమ్ వి సుబ్బారెడ్డి అధ్యక్షతన మేడే సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష, జువారి యూనియన్ నాయకులు పివి రామయ్య,తదితరులు పాల్గొన్నారు

# కలికిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశం

కలికిరి మే 01 ప్రభాతవార్త :



పీలేరు శాసనసభ్యులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులైన శ్రీ డాక్టర్ టి వెంకటరమణారెడ్డి, శ్రీ యల్ మహమ్మద్ అస్లాం, శ్రీమతి కే గీత, కలికిరి ఈవో జి అశోక్, కలికిరి ఎంపీడీవో శ్రీ పి బాను మూర్తి గారు మరియు కన్వీనర్ డాక్టర్ వై పవన్ కుమార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కలిగిరి 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రికి అప్ గ్రేడ్ చేయడానికి కృషి చేస్తానన్నారు. కలికిరి ఆసుపత్రికి కావలసిన పరికరాలు సమకూరుస్తానని చెప్పారు. ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ఫీడ్బ్యాక్ ద్వారా ఆసుపత్రుల ర్యాంకింగ్లో కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రస్థాయిలో మూడో స్థానం రావడానికి కారణమైన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.కొత్తగా ఫిజియోథెరపిస్టు అందుబాటులోకి వచ్చారని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ సిమ్రాన్ డాక్టర్ అన్వేష్ ఇంచార్జ్ హెడ్ నర్స్ వనజమ్మ, ఆసుపత్రి సిబ్బంది మరియు పుర ప్రముఖులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

యర్రగుంట్ల మే 01 ప్రభాతవార్త



ఎర్రగుంట్ల మండలం,తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో అనాధ ఆశ్రమంలో గత ఐదు సంవత్సరాల నుంచి దేరంగుల శేఖర్ (68) జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్య క్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# నిమ్మనపల్లిలో ఘనంగా మేడే దినోత్సవం

నిమ్మనపల్లి మే 1 ప్రభాత వార్త



వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో దిగవ మాస్ రెడ్డి గారి పల్లి పెద్ద చెరువు నందు మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ఉపాధి హామీ పనులు మేడే కార్యక్రమము చేయడం జరిగింది 35 మంది దాకా ఫారం ఫండ్స్ చేస్తూ ఉపాధి హామీ పనుల్లో డిమాండ్ చేస్తూ స్లోకన్స్ ఇవ్వడం జరిగింది ప్రతి వ్యక్తికి ఒక్కొక్కరికి ఒక్క జాబు కార్డు ఇవ్వాలని, ఒక వ్యక్తికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, పనులు ఎంపిక పంచాయతీలో ప్రజల ముందు జరగాలని మరియు నైపుణ్యతలేని కూలీలు తొలగించి అనే పదము చేర్చాలి పని అలా పని కల్పించకపోతే కట్టించాలి పనికి డిమాండు మొబైల్ సిస్టంలో రద్దు పరచాలి, ఒక రోజుకి వేతనము ఒక వ్యక్తి ఎనిమిది వందల యాభై రూపాయలు ఇవ్వాలి వారానికి ఒకసారి బిల్లులు చెల్లించాలి ప్లే స్లిప్పులు ఇవ్వాలి శ్రమ శక్తి సంఘాలు 20 మందికి ఒక్క మేట్ ఏర్పాటు చేయాలి అలివేన్స్ అలివేన్స్ కచ్చితంగా అమలు చేయాలి చిన్నపిల్లలు తల్లులు పనికి వస్తే పిల్లల దగ్గర ఆయాను పెట్టాలి వికలాంగులకు పని కల్పించాలి వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కే శోభ డిమాండ్ చేయడం జరిగింది

# ..అమరావతి ప్రధాని సభకు బయలుదేరిన ఆర్టీసీ బస్.

తంబళ్లపల్లె మే1 ప్రభాతవార్త ః రాష్ట్ర రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడుల బహిరంగ సభకు గురువారం సాయంత్రం నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ బయలుదేరింది. ఈ సందర్భంగా ప్రయాణికులకు భోజనం, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి కూటమి నాయకులు నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ రెడ్డి, రామలక్షమ్మ, శ్రీనివాసులు, ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కానిస్టేబుల్ రాజేష్, సి సిలు రమణ, కత్తి నరసింహులు, ఏఎన్ఎం రెడ్డమ్మ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రామసముద్రంలో ఘనంగా మే డే ఉత్సవాలు

రామసముద్రం, మే 1ప్రభాతవార్త



139వ అంతర్జాతీయ మే డే (కార్మిక దినోత్సవం) ఉత్సవాలు రామసముద్రం మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు . మేళతాళాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.ఉమ్మడి చిత్తూరు అన్నమయ్య జిల్లాల ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో ముందుకు సాగుతోందన్నారు . నూతన లేబర్ కోడ్ల ద్వారా పని గంటలు పెంపు, సంఘాల ఏర్పాటుపై ఆంక్షల వంటి చర్యలు తీసుకుంటోందని . కార్మికులు మే డే స్ఫూర్తితో ఐక్యంగా పోరాటాలకు సిద్ధమవ్వాలి" ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలనీ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎండపల్లి వెంకటరమణయ్య, నారాయణ, కృష్ణప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ గా రవీంద్రనాథ్ రెడ్డి సేవలు అమోఘం..

రామసముద్రం మే 1 ప్రభాతవార్త



ఆర్టీసీ సంస్థలో కండక్టర్ గా పని చేస్తూ పదవీ వివరణ పొందిన రవీంద్రనాథ్ రెడ్డి సేవలు అమోఘమని డిపో మేనేజర్లు ఎంవి రమణారెడ్డి, అమర్ నాథ్ లు తెలిపారు. బుధవారం ఆర్టీసీ డిపోలో పదవి విరమణ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి ను ఘనంగా సన్మానించారు. కండక్టర్ గా తన విధులను చక్కగా నిర్వర్తించారని కొనియాడారు. మదనపల్లి, తిరుపతి,కుప్పం పలమనేరు డిపోలో కండక్టర్ గా పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

కురబలకోట మే 1 ప్రభాతవార్త



మదనపల్లె సమీపంలో ని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లి కళాశాల నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్.మొహమ్మద్ బాషా ఎలక్ట్రిక్ వాహనాలు యొక్క బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే అంశం పై పరిశోధన కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్ లో ప్రచురించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు. ఈ వి వినియోగం పెరుగుతున్న తరుణంలో, తెలివైన బ్యాటరీ నిర్వహణ, బ్యాటరీను మించిన ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది అని అన్నారు. పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు మొహమ్మద్ భాషను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అభినందనలు తెలియజేసారు.

# బ్రహ్మసాగర్ లో జారి పడి వ్యక్తి మృతి..

బ్రహ్మంగారిమఠం మే 1

బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని బ్రహ్మసాగర్ లో వేణు గోపాలాచారి (60) సంవత్సరాల వృద్ధుడు కాలు జారి పడి చనిపోయాడు. వివరాలలోకి వెళితే తమిళ నాడు రాష్ట్రం వశూరు కు చెందిన కొంతమంది దైవదర్శనాలకు బయలుదేరి, బ్రహ్మంగారిమఠం చేరుకున్నారు. శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న తరువాత, బ్రహ్మ సాగర్ చూడటానికి వెళ్లి, మృతుని బంధువులు, పిల్లలు, మనువల్లు, మనువరాళ్ళతో కలిసి స్నానం చేయడానికి నీళ్లలోకి దిగాడు,అయితే కాలుజారి పడి నీళ్లలో మునిగి పోతున్నా కూడా ఏమి చేయలేక తమ కుటుంబ సభ్యులు ఏడుస్తూచూస్తూ ఉన్నారు. తన కుటుంబ పెద్ద తమ కళ్ళ ముందరే ప్రాణాలు వదులుతుంటే వారి బాధ వర్ణనాతీతం. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చి గజ ఈతగాళ్ల తో మృతుని నీల్లలోనుండి బయటకు తీశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఘనంగా పట్టణంలో మేడే ఉత్సవాలు ఎమ్మెల్యేచే హామాలీలకు సన్మానం

మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :



ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నీరుగట్టువారిపల్లె టమోటా మార్కెట్‌యార్డులో హామాలీ వర్కర్స్ టిఎన్‌టియూసి గౌరవ అధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి హామాలీలకు ఘనంగా సన్మానించారు. యార్డులో మహిళా కార్మికులకు మరుగుదొడ్లు, నీటిసౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రామయ్య, మహబూబ్‌బాషా, మురాషా, చలపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి వర్రి సురేష్‌కుమార్, నాగరాజుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో లేబర్‌కోడ్స్ రద్దుకై పోరాడుదామని, కనీసవేతనం రూ.35వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, మురళి, ముభారక్, తిరుమలప్ప, దేవా తదితరులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేడు ఉత్సవం ఘనంగా జరిగింది. సిటిఎం రోడ్డు గ్రంధాలయం మైదానం నందు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవం నిర్వహించారు. నీరుగట్టువారిపల్లెలో మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసులు, కార్యదర్శి రెడ్డిసాహెబ్(బాబుమేస్త్రీ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :



పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం 13వ వార్డులోని మోతీనగర్‌లో రొక్‌ఖాన్‌కి ముఖ్యమంత్రి ఆర్థికసాయం కింద రూ.4.58,560లక్షల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యానికి గురైనపుడు వైద్యసాయం కింద ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద కూడా మెరుగైన వైద్యచికిత్సలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, వార్డు ఇన్‌చార్జ్ నస్రీన్ తాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. అనంతరం పట్టణంలో ఎన్‌టిఆర్ బరోసా కింద పెన్షన్లను పంపిణీ చేశారు. ఉదయం నుంచి నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధులు, వికలాంగుల సంక్షేమం కోసం పెన్షన్లు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌చే కార్మికులకు దుస్తులు పంపిణీ

మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :



కార్మికుల దినోత్సవ సందర్భంగా రూరల్ మండలంలోని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కార్మికులకు దుస్తులు, బూట్లు, గ్లౌజులు పంపిణీ చేశారు. అనంతరం జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోదాలను అభివృద్ధికి మెట్లుగా మార్చుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతున్న కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కురవంక గ్రామ పంచాయితీలో శానిటేషన్, నీటిసౌకర్యం, విద్యుత్ సమస్యలు రాకుండా ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే తమ ధ్యేయం అన్నారు. గ్రామంలో పనిచేస్తున్న కార్మికులందరికి తన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం తాను ఎప్పుడు ముందుంటానన్నారు. కార్మికుల దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ షబానా, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు క్రిష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :



పట్టణంలోని నీరుగట్టువారిపల్లె జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర కురబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మోడీకి పాలాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ జనాభా గణనతో పాటుగా అనగారిన వర్గాల అభివృద్ధి జరగాలంటే కులగణన అవసరమని ఇన్నేళ్ళుగా రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తితోనే ప్రయాణం సాగించిన బిసి సంఘాల నాయకుల కల నెరవేర్చిన మేధావులు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొన్న ప్రధాని నరేంద్రమోడీ మంత్రివర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. దేశం, రాష్ట్రంలో బిసి కులసంఘాలు వారం రోజులు పాటు వారోత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండి ఆనంద్, భువనేశ్వరీసత్య, మటన్ కిరణ్, బాలక్రిష్ణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తొలగించాలి

మెడికల్ సేల్స్ రెప్రజంటేటివ్స్



ప్రొద్దుటూరు అర్బన్, మే 1 ప్రభాత వార్త:అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రొద్దుటూరులో మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా "మే"డే నిర్వహించి స్థానిక జిల్లా ఆసుపత్రి నుండి శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంహా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాలపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తొలగించాలని,పనికి తగ్గ వేతనం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మెడికల్ రెప్రజెంట్స్ పాల్గొన్నారు.

# ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

**- రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ - విభజన చట్టంలోని అంశాలు అమలు చేయాలి**

**- ఏపీ రాష్ట్రషాభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు**



ప్రొద్దుటూరు క్రైం, మే 1, ప్రభాతవార్త: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించడంతో పాటు విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలన్నింటినీ అమలు చేసి 5 కోట్ల ఏపీ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఏపీ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్ చేశారు. ఏపీ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని డబుల్ ఇంజన్ సర్కార్ నాయకులకు రాష్ట్ర పర్యటన చేసే నైతిక హక్కు లేదని ఆయన సూచించారు. పట్టణంలో ఆయన గురువారం మాట్లాడుతూ ఏపీ ప్రజలకు పెద్దన్నగా ఉంటానని ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు కొండంత అండను ప్రకటించిన మోదీ నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రత్యేక హోదా ప్రకటన చేయించడంలోనూ రాజ్యసభ చర్చల్లో 10 సంవత్సరాలు కావాలని ఒత్తిడి చేయడంలోనూ తదుపరి అధికారం తమదేనని మేము వచ్చాక 10 సంవత్సరాలు ఇస్తామని చెప్పడంలో వెంకయ్య నాయుడు ఆనాడు ముందుండి అనేక కీలక పదవులు అనుభవించిన తరువాత నోరు విప్పకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ప్రధాని మోదీ ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలిపారు. ఏపీ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీని ఏపీ సీఎం, నాయకులు ప్రత్యేక హోదాపై అలాగే విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు అమలు చేస్తామని ఖచ్చితంగా స్టేట్‌మెంట్ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో డబుల్ ఇంజిన్ సర్కార్ బండిని వచ్చే ఎన్నికల్లో విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు, మేధావులు, లాయర్లు, డాక్టర్లు, రైతులు, కార్మికులందరూ కలిసి షెడ్డుకు పంపించే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజుతో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

## టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా "మే"డే వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, మే 1, ప్రభాతవార్త :



"మే"డే సందర్భంగా గురువారం స్థానిక నెహ్రు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర గివిగిగేది నాయకుడు చింతకుంట కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జెండా ఎగరేసి కేక్ కట్ చేసి "మేడే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, టీడీపీ నాయకులు టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పులయ్య, నంద్యాల భార్గవరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలో కార్మికుల సంక్షేమము అభివృద్ధి ప్రయోజనాలు జరిగినాయని అంటే ఒక తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, కౌన్సిలర్ కమాల్ భాష, పోసా భాస్కర్, మీగడ చంద్ర, జిలాన్, మాజీ కౌన్సిలర్లు గంజికుంట ఆంజనేయులు, గంటా వెంకటేశ్వర్లు, చెన్నయ్య, టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి దేశం రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ శంకరయ్య, కార్మిక నాయకులు హుస్సేన్ సాహెబ్, అబ్దుల్ కలాం మైనార్టీ నాయకులు బాబా బీటెక్ బాషా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు సుబ్బరాయుడు, రహమాన్ పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

బ్రహ్మంగారిమఠం మే 1

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని సిఐటియు సీనియర్ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు బ్రహ్మంగారి మఠం మండలం లో ఎర్ర జండా సీఐటీయూ జెండాను మఠం ఐదు రోడ్ల కూడలిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గండి గురయ్య ఆవిష్కరించారు. మరియు సుందరయ్య కాలనీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పంచాయతీ కార్మికులు, అమాలీ వర్కర్స్ యూనియన్, వై.జి.ఆర్ కాలనీలలో సిఐటియూ యూనియన్ నాయకులు గండి సునీల్ కుమార్, ప్రసాద్, భాస్కర్, రవి లు జండాలను మేడే సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సింది పోయి కార్మిక హక్కులను కాలరాసే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా వారు విమర్శించారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు, ప్రజలకు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అధిక భారాలు మోయలేక నిరంతరం ఇబ్బందులకు గురవతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, కార్మిక సంఘ నాయకులు గురుబ్రహ్మం, శ్రీనివాసులు, చిన్నప్ప, వెంకటసుబ్బయ్య, రాజమ్మ, గురయ్య, మునేయ్య, వెంకట రామి రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్, అరవింద్, ఆటో యూనియన్ నాయకులు బాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో రెపరెపలాడిన ఎర్రజెండా వైభవంగా మేడే వేడుకలు



రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవా 139 వ మేడే సందర్భంగా రాజంపేట వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర నుండి కార్మిక ప్రదర్శన నిర్వహించారు .తర్వాత పాత బస్టాండ్, ఆర్ఎస్ రోడ్డు, మీదుగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వరకు ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ కారణం వద్ద జిల్లా సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు మే డే జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాజంపేట జిఎంసి కళ్యాణమండపం లో సభ నిర్వహించారు. ముందుగా శివ డాన్స్ అకాడమీ చేత కల్చరల్ ప్రోగ్రాములు ఎర్రజెండా చేత పట్టి ఎన్నో విప్లవ గీతాలకు మేడే సందర్భంగా కల్చరల్ ప్రోగ్రాములు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిపిఐ గుజ్జల ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వాలు కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. గతంలో మే డే సందర్భంగా కార్మికులకు ఏదైనా వరాల ప్రకటించేవాళ్ళు అటువంటిదే నిర్లక్ష్య ధోరణిలో అవలంబిస్తున్నారని మండిపడ్డారు. కార్మిక సంక్షేమ చట్టం మేడ సందర్భంగా అమలు చేయాలని చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి రవికుమార్, కాటం శెట్టి వెంకటయ్య,జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ ,నరసింహ, సిపిఐ కార్యదర్శి మహేష్, శివరామకృష్ణదేవరా , సెక్రటరీ సికిందర్, నన్నేసాహెబ్, చంద్రశేఖర్ రెడ్డి ,రంగస్వామి, బి.మల్లికార్జున, నాగభూషణం ,ఈ .రమణ ,ముజఫర్ అహమద్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యురాలు సరోజనమ్మ ,కృష్ణ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ఎన్నికల హామీలో పింఛన్ల మొత్తం పెంచడమే కాకుండా అర్హులకు పింఛన్లు కొత్తగా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారంతెల్లవారకముందే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద పెంచల పంపిణీ కార్యక్రమంలో జగన్మోహన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. రాజంపేట పట్టణం సాతుపల్లి వీధిలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్లు పొందుతూ దురదృష్టవశాత్తు మరణించిన భర్తల స్థానంలో భార్యలకు ఎలాంటి పరిశీలన లేకుండానే మరుసటి నెలలోనే పింఛన్లు మంజూరు చేసిన చరిత్ర చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వందే అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పొందూరు కొండయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, గుడారు సుబ్రహ్మణ్యం ,తేజాల ఆనంద్, కొల్లి రెడ్డయ్య, రాజంపేట బారాసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత నాయుడు,ఎస్కే కరీం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం మరోక విద్యార్థికి గాయాలు

మదనపల్లెక్రైం, మే 1 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి దుర్మరణం చెందగా, మరోక విద్యార్థి తీవ్రంగా గాయపడిన విషాదకర సంఘటన బుధవారం రాత్రి మదనపల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. నంద్యాల జిల్లా మహనంది మండలం మసీదుపురంకు చెందిన ఆవుల చినరాముడు, అరుణు దంపతుల కుమారుడు ఎ.వెంకటేష్ (21) మిట్స్ కళాశాలలో బి.టెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అలాగే కమలాపురంకు చెందిన వెంకటశివారెడ్డి (23) తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరిద్దరూ అంగళ్లులోని పిజి హాస్టల్‌లో వుంటున్నారు. బుధవారం రాత్రి ఇద్దరు ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తుండగా, బైపాస్ రోడ్డులో ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం చెట్టును ఢీకొని బోల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటేష్, వెంకటశివారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్సలు చేసిన వైద్యులు వెంకటేష్ మృతి చెందినట్టు నిర్ధారించారు. వెంకటశివారెడ్డి పరిస్థితి విషమంగా వుందని తిరుపతికి తరలించారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేష్ మృతదేహంకు శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. చదువుకోసం వచ్చిన కుమారుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



బద్వేలు అర్బన్, మే 1, ప్రభాతవార్త

ç అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా

పలువురు మున్సిపల్ కార్మికులు గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బద్వేల్ టిడిపి యువ నేత రితేష్ రెడ్డిని కోరారు. ఇందులో భాగంగా వారు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. నియోజకవర్గం పరిధిలో మూడు ఏళ్లుగా పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది ఆప్కాస్ కింద ఔట్సోర్సింగ్ లో వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సంబంధిత సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించి, కడప జిల్లా ఇన్చార్జి సవితమ్మ కు వినతి పత్రం అందజేస్తానన్నారు

